REGD NO : APTEL 16144

జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

పాలకులు అవినీతి పరుడైతే..

నీతిమంతులు జైలు పాలవుతారు

- ఫిడెల్ కాస్ట్రో

పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 2 | సంచిక : 77 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 22-11-2023 | పేజీలు : 4

బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు

పవన్ కల్యాణ్ అండ..

- ఒక్కొక్కరికి రూ.50వేలు సాయం
- మత్స్యకారుల సంక్షేమం, ఉపాధి కల్పనపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- సంక్షేమ పథకాల్లో కూడా నిబంధనల పేరుతో కోతలు పెడుతున్నారు
- రుషికొండపై నిర్మిస్తున్న రాజ్ మహల్‌పైనే ఎక్కువ ఆసక్తి
- వైసీపీ ప్రభుత్వంపై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్

హైదరాబాద్, నవంబర్ 21 (జనస్వరం) : విశాఖ షిప్పింగ్ హార్బర్‌లో జరిగిన ప్రమాదంలో మత్స్యకారులు తమ బోట్‌లను కోల్పోయిన సంగతి తెలిసిందే. తమకు జీవ నాధారమైన బోట్లు ప్రమాదంలో బూడిదైపోయాయి. ఈ ఘటనపై స్పందించిన జనసేనాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు పవన్ కల్యాణ్ తీపి కబురు చెప్పారు. విశాఖ షిప్పింగ్ హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 60కి పైగా బోట్లు దగ్ధం అయిన ఘటనలో బాధితులను ఆదు కుంటానని హామీ ఇచ్చారు. నష్టపోయిన బోట్ల యజమానులకు వారి కుటుంబాలకు జనసేన పార్టీ తరుపున నుండి రూ.50,000 ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. వచ్చే రెండు మూడు రోజుల్లో తానే స్వయంగా వచ్చి పరిహారం అందజేస్తానని ట్విటర్ వేదికగా పవన్ కల్యాణ్ ప్రకటించారు. బాధిత కుటుంబాలకు జనసేన అండగా ఉంటుందని ట్విటర్ వేదికగా పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు.

రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆ దిశగా అడుగులు వేస్తాం

కాయకష్టాన్ని నమ్ముకుని ఆటుపోట్లతో జీవనం సాగిస్తున్న మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడి వారు సంపూర్ణ ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పారు. ఎన్నికల తర్వాత రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆ దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా వారికి పవన్ శుభాకాంక్షలు తెలిపారు. మెరైన్ ఫిషింగ్‌కు తగినట్టుగా మన రాష్ట్రానికి సుదీర్ఘ సముద్ర తీరం ఉందని, ఇన్ ల్యాండ్ ఫిషింగ్ కు అనువుగా ఎన్నో జలవనరులు ఉన్నాయని పవన్ చెప్పారు. మన మత్స్యకారులకు సరైన జీవనోపాధి లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారన్నారు. మత్స్యకారుల సంక్షేమం, ఉపాధి కల్పనపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడమే దీనికి కారణమని చెప్పారు. గుజరాత్, కేరళ తీరాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక జెట్టీ ఉండటంతో వారి ఉపాధికి, వేటకు సౌలభ్యం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ నివాసానికి రూ.451 కోట్ల వెచ్చించేందుకు నిధులు విడుదల చేసే ఈ ప్రభుత్వం మత్స్యకారులకు జట్టీలు, హార్బర్లను నిర్మించేందుకు మాత్రం ఆసక్తి చూపడం లేదని విమర్శించారు. విశాఖ రుషికొండపై నిర్మిస్తున్న రాజ్ మహల్ కోసం వెచ్చిస్తున్న డబ్బుతో ఒక హార్బర్ నిర్మించవచ్చని చెప్పారు. వైసీపీ ప్రభుత్వానికి మత్స్యకారుల సంక్షేమం ముఖ్యం కాదని... రుషికొండను కొట్టేసి మహల్ ను నిర్మించుకోవడమే ముఖ్యమని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమ పథకాల్లో కూడా నిబంధనల పేరుతో కోతలు విధిస్తున్నారని దుయ్యబట్టారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో హామీలు, శంకుస్థాపనలతో సరిపుచ్చకుండా... మత్స్యకారుల ఉపాధి కల్పనపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని చెప్పారు.

తెలంగాణలో నేటి నుంచి పవన్ కల్యాణ్ ప్రచారం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేటి నుంచి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కూటమిగా పోటీ చేస్తున్నాయి. 119 నియోజకవర్గాలకు గాను బీజేపీ 111, జనసేన 9 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఇటీవల ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీసీల ఆత్మగౌరవ సభలో ప్రధాని నరేంద్రమోదీతో పాటు పవన్ పాల్గొన్నారు. ఇప్పుడు బీజేపీ, జనసేన అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించనున్నారు. బుధవారం వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రావు పద్మకు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 25న తాండూరులో జనసేన అభ్యర్థి శంకర్ గౌడ్, 26న కూకట్‌పల్లిలో జనసేన అభ్యర్థి ప్రేమ్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు. తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే సభలలోనూ ఆయన పాల్గొననున్నారు.

చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్..

సుప్రీంకోర్టులో ఏపీ సీఐడీ సవాల్

అమరావతి, నవంబర్ 21 : స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయల్‌ను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే, హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీం కోర్టు లో ఏపీ సీఐడీ సవాల్ చేయబోతున్నట్టు తెలుస్తో ంది. ఈరోజు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. మరోవైపు, ఈ నెల 28వ తేదీ వర కు చంద్రబాబు మధ్యంతర బెయిల్ గడువు ఉన్న నేపథ్యంలో... ఆ రోజు వరకు తాము విధించిన షరతులు వర్తిస్తాయని హైకోర్టు తెలిపింది. 29వ తేదీ నుంచి ఆయన రాజకీయ కార్యకలాపాల్లో పూర్తి స్థాయిలో పాల్గొనవచ్చని స్పష్టం చేసింది. చంద్రబాబుపై చేసిన ఆరోపణలకు ప్రాథమిక ఆధా రాలను కోర్టుకు ప్రాసిక్యూషన్ సమర్పించలేకపోయిందని చెప్పింది. స్కిల్ ప్రాజెక్టులో దుర్వినియో గమైన నిధులు టీడీపీ ఖాతాలోకి వెళ్లాయని చెప్పడానికి ఆధారాలు లేవని హైకోర్టు తెలిపింది. ఇలా ంటి తీవ్రమైన ఆరోపణలకు ఆధారాలను చంద్రబాబుకు రిమాండ్ విధించడానికి ముందే చూపిం చాల్సి ఉండాల్సిందని వ్యాఖ్యానించింది. దీన్ని దర్యాప్తులో లోపంగా భావిస్తూ రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తున్నామని వెల్లడించింది.

ఇన్నర్ రింగ్ రోడ్డు.. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను ఈ నెల 23కి వాయిదా వేసింది. వాదనలు వినిపించేందుకు తమకు కొంత సమయం కావాలని ఏపీ సీఐడీ తరపు న్యాయవాదులు ఉన్నత న్యాయస్థానాన్ని కోరారు. దీంతో విచారణను హైకోర్టు వాయిదా వేసింది. రింగ్ రోడ్డు అలైన్ మెంట్ లో అవకతవకలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబుతో పాటు నారా లోకేశ్, మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేశ్, హెరిటేజ్ సంస్థ తదితరులను నిందితులుగా పేర్కొంది.

యువగళం మళ్లీ..!

మంగళగిరి, నవంబర్ 21 : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. మరో వైపు, చంద్రబాబు అరెస్ట్ తో ఆగిపోయిన టీడీపీ యాత్రలు మళ్లీ పునఃప్రారంభం కానున్నాయి. నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 24న ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 9న కోనసీమ జిల్లా రాజోలు మండలంలో యువగళం యాత్ర ఆగిపోయింది. ఇప్పుడు అక్కడి నుంచే పునఃప్రారంభవం కానుంది. బుధవారం సాయంత్రానికల్లా యాత్రకు సంబంధించిన సమన్వయకర్తలు, వాలంటీర్లు రాజోలుకు చేరుకోవాలని పార్టీ నాయకత్వం కోరింది. యాత్ర డిసెంబర్ చివరి వారం వరకు కొనసాగనుంది. యాత్ర పూర్తి అయ్యే సమయానికి ఆయన 3,550 కిలోమీటర్లు నడిచే అవకాశం ఉంది.

"జమిలి" దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశం : రామ్‌నాథ్ కోవింద్



న్యూఢిల్లీ, నవంబర్ 21 : జమిలి ఎన్నికల ప్రతిపాదన అనేది దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని మాజీ రాష్ట్రపతి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కమిటీ చైర్‌పర్సన్ రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. ఇప్పటివరకు తాను గుర్తింపు పొందిన అన్ని రాజ కీయ పార్టీలను సంప్రదించానని, ప్రతీ రాజకీయ పార్టీ ఏదో ఒక సానుకూల అంశం దృష్ట్యా జమిలి ఎన్నికల నిర్వహణ మంచిదే అని చెప్పాయని వెల్లడించారు. ఈ అంశానికి అన్ని పార్టీలు నిర్మాణాత్మక మద్దతును ప్రకటిస్తే దేశానికి ప్రయో జనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. జమిలి ఎన్నికల వల్ల పొదుపయ్యే డబ్బును అభివృద్ధి పనులకు ఖర్చు చేసుకోవ చ్చని, దానివల్ల అంతిమంగా ప్రజలకే మేలు జరుగుతుందని కోవింద్ తెలిపారు. ఇప్పటివరకు జరిగిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ కమిటీ సమావేశాల్లో జమిలి ఎన్నికలతో ముడిపడిన చట్టపరమైన, రాజ్యాంగ పరమైన అన్ని అంశాలపై వివరంగా చర్చించామని చెప్పారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేం దుకు సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీకి చేరుకున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ మీడియాతో మాట్లాడు తూ పై వివరాలను వెల్లడించారు.

రాష్ట్రపతి చేతుల మీదుగా

మూడు రైళ్లు ప్రారంభం

ఒడిశా, నవంబర్ 21 : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశాలోని బాదంపహార్ రైల్వే స్టేషన్ నుంచి మూడు రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. అవి షాలిమార్-బాదంపహార్ వీక్లీ ఎక్స్‌ప్రెస్, బాదంపహార్-రూర్కెలా వీక్లీ ఎక్స్‌ప్రెస్, టాటానగర్-బాదంపహార్ మేము రైలు పరుగులు తీశాయి. అలాగే బాదంపహార్ రైల్వే స్టేషన్ పున రాభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఆసక్తికరంగా, జార?ండ్, ఒడిశాలోని గిరిజన బెల్ట్ లో వేగవంతమైన కనెక్టివిటీని నెలకొల్పడానికి ఈ రైళ్లు ఫ్లాగ్ ఆఫ్ చేయబడ్డాయి. రైళ్ల ను ప్రారంభించిన తర్వాత రాష్ట్రపతి ముర్ము బదంపహార్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్‌లో బదంపహార్ నుండి రాయంగ్‌పూర్ వరకు ప్రయాణిస్తారు.

షాలిమార్-బాదంపహార్-షాలిమార్ వీక్లీ ఎక్స్‌ప్రెస్

షాలిమార్-బాదంపహార్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు నెం. 18049/18050 ప్రతి శనివారం 23.05 గంటలకు షాలిమార్ నుంచి బయలుదేరి మరుసటి రోజు 05.40 గంటలకు బాదంపహార్ చేరుకుంటుంది. తిరుగు దిశలో, 18050 బాదంపహార్-షాలిమార్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ బాదంపహార్ నుండి ప్రతి ఆదివారం 21.30 గంటలకు బయలుదేరి మరు సటి రోజు 05.00 గంటలకు షాలిమార్ చేరుకుంటుంది. రైలు నెట్‌వర్క్ షాలిమార్/ కోల్‌కతా (పశ్చిమ బెంగాల్), బాదంపహార్ (ఒడిశా) మధ్య మొట్టమొదటిసారిగా ఎక్స్ ప్రెస్ రైలు కనెక్టివిటీని అందిస్తుంది. కాగా ఈ రైలు బాదంపహార్/రాయరంగ్‌పూర్ ప్రాంతం నుండి మొదటి రాత్రిపూట ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీస్ గా రికార్డుల్లోకి ఎక్కింది.

జీవితం - ఫి"చ్రితం"



ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 22 నవంబర్ 2023,

తిథి : శుద్ధ నవమి (తె.01:13 వరకు), శుద్ధ దశమి (రా.11:07 వరకు),

నక్షత్రం : పూ, భాద్ర (రా.06:40వ.కు),

బ్రహ్మముహూర్తం : తె 4:52 నుండి తె. 5:40 వరకు,

రాహుకాలం : మ.12:02 నుండి మ.01:25 వరకు,

యమగండం : ఉ.07:52 నుండి ఉ.09:15

వర్జ్యకాలం : తె.02:04ల తె.03:46, 23తా తె.03:43, తె.05:24

ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 22 నవంబర్ 2023

ఫజర్ : తెల్లవారుజామున గం. 5:09

సూర్యోదయం : ఉదయం గం. 6:24

జొహర్ : మధ్యాహ్నం గం. 12:03

అసర్ : సాయంత్రం గం. 3:16

మఘ్రిబ్ : సాయంత్రం గం. 5:40

ఇష : రాత్రి గం. 6:56

జనస్వరం విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్
జనస్వరం మీడియా

సాగు యాంత్రీకరణకు సర్కారు మోకాలడ్డు!

- రాయితీ యంత్ర పరికరాలకు జగన్ ప్రభుత్వం స్వస్తి

- మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వక నిలిచిపోయిన కేంద్రం నిధులు

- మూడేళ్ల తరువాత సీఎం ఇచ్చిన హామీ గాలికి..

- తీవ్రంగా నష్టపోతున్న చిన్న, సన్నకారు రైతులు

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యాంత్రీకరణ అటకెక్కింది. అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అన్ని రంగాలు శరవేగంగా దూసుకుపోతున్నాయి. అయితే వ్యవసాయరంగంలో యాంత్రీకరణ విషయంలో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు విమర్శలకు దారి తీస్తున్నాయి. దేశంలో వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం నిధులు అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం భరిస్తే, మిగిలిన 50 శాతం రాయితీ నిధులు కేంద్రం విడుదల చేస్తుంది. ఏపీ ప్రభుత్వం 50 శాతం రాయితీ నిధుల కోసం ఏటా రూ.150 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. అయితే ఆ నిధులు విడుదల చేయకపోవడంతో కేంద్రం నుంచి ఏటా వచ్చే రూ.150 కోట్లు నిలిచిపోయాయి. ఇలా గడచిన నాలుగేళ్లలో కేంద్రం నుంచి రావాల్సిన యంత్రాల రాయితీ నిధులు రూ.600 కోట్లు రాకుండా పోయాయి. ఏపీ ప్రభుత్వం చొరవ చూపి ఉంటే గడచిన నాలుగేళ్లలో దాదాపు 7 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ.1200 కోట్ల రాయితీలు అందేవి. కాని ఏపీ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అటకెక్కించి వేయడంతో ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోయారు.

సీఎం గత ఏడాది ఏం చెప్పారు..

రాష్ట్రంలోని 7,13,150 మంది రైతులకు రైతు భరోసా కేంద్రం యూనిట్‌గా టార్పాలిన్లు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్టు సీఎం జగన్ రెడ్డి గత ఏడాది సెప్టెంబరులో వ్యవసాయం, అనుబంధ రంగాలపై జరిగిన సమీక్షలో స్పష్టం చేశారు. ఆ సమీక్ష తరవాత అయినా రైతులకు రాయితీపై యంత్రాలు అందుతాయని అందరూ భావించారు. కానీ ఖరీఫ్ ముగిసినా, రబీ పూర్తికావస్తున్నా ఒక్క రైతుకూ టార్పాలిన్లు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు, యంత్రపరికరాలు ఇవ్వలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంటే 2019 నుంచే రాయితీ యంత్రాలకు మంగళం పాడింది. ఏటా కనీసం రూ.150 కోట్ల మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి కూడా ముందుకు రావడం లేదు. దీంతో రైతులకు రాయితీ యంత్రాల పంపిణీ నిలిచిపోయింది.

ఎండుకింత నిర్లక్ష్యం

చిన్న సన్నకారు రైతులకు, కౌలు రైతులకు 50 నుంచి 90 శాతం రాయితీపై అందించాల్సిన టార్పాలిన్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్లు, యంత్ర పరికాలను 2019 నుంచి జగన్ ప్రభుత్వం ఆపేసింది. గత ఏడాది 7.13 లక్షల మందికి రాయితీపై యంత్ర పరికరాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చినా అమల్లోకి రాలేదు. గత ఏడాది జరిగిన ఉన్నతాధికారుల సమీక్షలో 7.13 లక్షల మందికి రాయితీ యంత్రాలు అందించాలని నిర్ణయించారు. లబ్దిదారుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు 80 శాతం ఉండాలని కూడా సీఎం అధికారులను ఆదేశించారు. సీఎం సమీక్ష నిర్వహించి 6 నెలలు గడుస్తున్నా ఫైలు ముందుకు కదల్లేదు. రాయితీపై యంత్రాలు ఇవ్వకపోగా, ఆర్బీకేల్లో అద్దె యంత్రాల ఏర్పాటు అంటూ హడావిడి చేశారు.

గతంలో ఇలా

2018-19లో వ్యవసాయ యాంత్రీకరణలో ఏపీ ప్రభుత్వం మొదటి స్థానంలో నిలిచింది. ఆ ఏడాది మొత్తం పరికరాల్లో 32 శాతం అందించి దేశంలోనే మొదటి స్థానం సంపాదించింది. 2018-19 ఒక్క ఏడాదిలోనే 1.24 లక్షల మందికి రాయితీ ధరలకు యంత్రాలు అందించారు. ఇక 2016-17లో 34603 పరికరాలు, 2017-18 లో 53733, 2018-19లో 1,23,839 పరికరాలు రాయితీపై అందించారు. 2014 నుంచి 2019 వరకు రైతులకు 50 నుంచి 90 శాతం రాయితీపై ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, వరిగట్టి కట్టలు కట్టే యంత్రాలు, టార్పాలిన్లు, తైవాన్ స్ప్రేయర్లు, పంపుసెట్లు, నీటినితోడే ఇంజన్లు, డ్రిప్ పరికరాలు, వాటర్ గన్స్, స్ప్రింకర్లు ఇచ్చారు. 2014 నుంచి 2019 వరకు యంత్రాల రాయితీకి ఏటా రూ. 450 కోట్ల నుంచి రూ.700 కోట్లు ఖర్చు చేశారు. 2019 నుంచి రాయితీపై యంత్రాలు ఇవ్వడం ఆపేశారు. కేంద్రం నిధులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు జోడిస్తే కేంద్రం నుంచి రూ.150 కోట్లు విడుదల అవుతాయి. అయితే ఏపీ ప్రభుత్వం ఈ విషయంలో చొరవ చూపలేదు. 2019 నుంచి ఏటా కనీసం రూ.150 కోట్లు కూడా విడుదల చేయకపోవడంతో కేంద్రం నిధులు విడుదల ఆపివేసింది. దీంతో రాయితీ వ్యవసాయ యంత్రాల పథకం మూలన పడింది.

ఇవి చాలా అవసరం

టార్పాలిన్లు ముఖ్యంగా మిర్చి, ధాన్యం రైతులకు చాలా అవసరం. మిర్చి కోసి ఎండబెట్టిన తరవాత అవి బాగా ఎండేందుకు 15 రోజుల సమయం పడుతుంది. ఈ లోగా వర్షాలు వస్తే మిర్చి తడసి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. తడిసిన మిర్చి క్వింటాకు రూ.5000 ధర తగ్గిస్తున్నారు. ఇక ధాన్యం రైతులదీ ఇదే పరిస్థితి. నూర్పిడి తరవాత ధాన్యం తడిస్తే బస్తాకు రూ.300 నుంచి రూ.400 కోత వేస్తారు. ఇలా రైతుకు ఎకరాకు రూ. 10,000 నుంచి రూ.20,000 నష్టం తప్పడం లేదు. రైతులు రూ.12, 000 ఖర్చు చేసి టార్పాలిన్లు కొనలేకపోతున్నారు. దీంతో ఏటా మిర్చి, ధాన్యం కల్లాల్లో తడిచి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఇక రూ.20 వేలు ఖర్చు చేసి తైవాన్ స్ప్రేయర్లు కొనుగోలు చేయలేకపోతున్నారు. సౌర ఆధారిత కీటకాల ట్రాపులు, నేలలో తేమ కొలిచే యంత్రాలు, పంపుసెట్లు కూడా రాయితీపై ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు కూడా సీఎం జగన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం దక్కలేదు.

యాంత్రీకరణతో ఎన్నో ప్రయోజనాలు

వ్యవసాయరంగంలో యాంత్రీకరణ చాలా అవసరం. ఇప్పటికే వ్యవసాయరంగంలోకి అడుగుపెట్టేందుకు యువత ముందుకు రావడంలేదు. దేశంలో ఇప్పటికీ సగానికిపైగా జనాభా వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తోంది. వ్యవసాయరంగంలో చిన్న చిన్న యంత్రాలను ప్రవేశ పెడితే ఏపీలోనే లక్షలాది యువతకు ఉపాధి లభిస్తుంది. రైతులకు కూలీల సమస్య కూడా కొంత వరకు తీరుతుంది. మరోవైపు సాగుకు అవసరమైన డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్, టార్పాలిన్లు, హార్వెస్టర్లు, వరి గడ్డి కట్టలు కట్టే యంత్రాలు, తైవాన్ స్ప్రేయర్లు, రొటోవేటర్లు, రేపర్లు రాయితీ ధరలకు అందించడం ద్వారా రైతులపై భారం కూడా తగ్గుతుంది. తద్వారా వ్యవసాయరంగానికి మేలు జరగడంతోపాటు, సన్న, చిన్న కారు రైతులపై అప్పుల భారం తగ్గుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యంత్రాల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాలని రైతులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఎడిటోరియల్

మత్స్య కార్మికులకు ప్రభుత్వ ఆర్థిక భరోసా

ఫిష్ ఆంధ్ర యూనిట్ల పంపిణీ

జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, నవంబర్ 21 (జనస్వరం) : మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఓఎన్జిసి కార్యకలపాలతో జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్యకార కుటుంబాలకు నాలుగవ విడత ఆర్థిక సాయంగా రూ.161.86 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి నగదు మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏపి టెస్ట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జి.చంద్ర శేఖర్, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు రాఘవ రెడ్డి, మత్స్య శాఖా సహాయ సంచాలకులు సంధ్యారాణి, మత్స్యకార సొసైటీ సభ్యులు, ఆక్వా రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అండగా వుంటూ అనేక రాయితీలు కల్పిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకోడానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్హులైన లబ్ధిదారులకు టివిఎస్ ఎక్సెల్ బండ్లు, ఫిష్ ఆంధ్ర యూనిట్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వెలు గోడు రిజర్వాయర్‌లో పి.ఏం.ఏం.ఎస్.వై పథకం ద్వారా సబ్సిడీ కింద 8.75 లక్షల విలువ గల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఒక రిజర్వాయర్, 4 చెరువులలో మొత్తం రూ.6, 35,880 విలువ గల చేపపిల్లలని విడుదల చేయుటకు మత్స్యకార సంఘాలకు ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని మత్స్య సహకార సంఘాల సభ్యులు, ఫిష్ ఆంధ్ర లబ్దిదారులు, మత్స్య అభివృద్ధి అధికారి పామన్న, విఎఫ్ఏలు, ఏంపిఈఏలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అక్రమాలు.. చర్యలు తీసుకోండి..

కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

ఢిల్లీ, నవంబర్ 21 (జనస్వరం) : టీడీపీ సీనియర్ నేతలు మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిశారు. రాష్ట్రంలో ఓటరు జాబితాలో అక్రమాలు జరుగుతున్నాయంటూ ఫిర్యాదు చేశారు. టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చె న్నాయుడు నేతృత్వంలో యనమల రామకృష్ణుడు, కనకమేడల రవీంద్ర కుమార్, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు ఎన్నికల సంఘం కార్యాల యానికి వెళ్లారు. ఏపీలో పెద్ద సంఖ్యలో దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని, అర్హులైన వారి ఓట్లు తొలగిస్తున్నారని ఈసీకి వివరించారు. టీడీపీ మద్దతుదారుల ఓట్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. వాలంటీర్లను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గుతున్నారని, తప్పుడు ఓటర్ల జాబితాలు రూపొందిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపించారు. వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కృష్ణా జలాల పునఃపంపిణీ రైతులకు శరాఘాతం

- విజయవాడలో సీపీఐ నిర్వహించిన నిరసన దీక్షలో వెల్లడించిన "ఆళ్ళ"

విజయవాడ, నవంబర్ 21 (జనస్వరం) : కేంద్ర గజెట్‌తో రెండు తెలుగు రాష్ట్రాలకు కృష్ణ జలాల పునఃపంపిణీ చేయాలని నిర్ణయించడం ఆంధ్రప్రదేశ్ రైతులకు తీరని అన్యాయమని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. విజయవాడ ధర్నా చౌక్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ, రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కృష్ణా జలాల పునః పంపిణీ, కేంద్ర ప్రభుత్వం గజెట్ నోటిఫికేషన్‌లపై 30 గంటల నిరసన దీక్షలో సాగునీటి సంఘాల రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ 2020 అక్టోబర్‌లో జరిగిన రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలను పునః పంపిణీ చేయాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కోరగా.. దీనిమీద జగన్మోహన్ రెడ్డి కనీసం అభ్యంతరం చెప్పకపోవడంతో పాటు పల్లెత్తు మాటైనా అనకపోవడంతో నేడు కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాల పునఃపంపిణీకి తెలంగాణకు అనుకూలంగా ఆదేశాలు ఇవ్వటానికి ప్రధాన కారణం అయిందని, ఇటువంటి అసమర్ధ చర్యలతో జగన్ రైతు ద్రోహిగా మారారన్నారు. బ్రిజేష్ కుమార్ తీర్పు అమలుపై మన రాష్ట్రం సుప్రీంకోర్టులో వేసిన ఎస్.ఎల్.పి పెండింగ్‌లో ఉండగా రాష్ట్ర విభజన తరువాత ఉమ్మడి రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 811 టీఎంసీలలో 2015 జూన్‌లో కె.ఆర్.ఎం.బి దగ్గర ఇరు రాష్ట్రాల అధికారులు ఒప్పందాలు తీసుకుని ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టీఎంసీలు వాడుకునేలా అంగీకారం తెలిపారన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గజెట్ వలన శ్రీశైలం ఎగుబాగాన తెలంగాణ ప్రభుత్వం సిడబ్ల్యూసి, అపెక్స్ కౌన్సిల్, కే.ఆర్. ఎం.బి నుండి ఏ విధమైన అనుమతులు తీసుకోకుండా 105 టీఎంసీలతో పాత ప్రాజెక్టులు విస్తరణ, 150 టిఎంసిలతో పాలమూరు-రంగా రెడ్డి, దిండి తదితర కొత్త ప్రాజెక్టులతో కలిపి మొత్తం 255 టీఎంసీలతో నిర్మాణాలు పూర్తి చేసుకుంటే శ్రీశైలం దిగు భాగాన అన్ని రకాల నికర కేటాయింపులు ఉన్న నాగార్జునసాగర్ కుడి ఎడమ కాలువల కింద ఉన్న 15 లక్షల ఎకరాలు, కృష్ణా డెల్టా కింద ఉన్న 13 లక్షల ఎకరాలు, ఎస్ఆర్‌బీసీ క్రింద ఉన్న 2 లక్షల ఎకరాలు మొత్తం 30 లక్షల ఎకరాలకు చుక్క నీరు అందకుండా శాశ్వతంగా బీడుగా మారిపోయే అవకాశం ఉందని తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తూ.. దీనికి ప్రధాన కారణం జగన్ అసమర్ధ వైఖరే అన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై అన్ని రాజకీయ పక్షాలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, కర్నూలు నుంచి కృష్ణా వరకు ఉన్న తొమ్మిది ఉమ్మడి జిల్లాల కృష్ణా పరివాహక ప్రాంత రైతుల్లో చైతన్యం తెచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శులు కుర్రా నరేంద్ర, బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్య దర్శి వేములపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ, గుంటూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొలాలకు సాగునీరు లేదు ఆదుకోమ్మా...

మాజీ మంత్రి అఖిలప్రియను కలిసిన రైతులు

నంద్యాల, నవంబర్ 21 (జనస్వరం) : వేసిన పంటలు ఎండి పోతున్నాయి అధికారులు పట్టించుకోవడం లేదు కేసి కాలువలో నీరు రాక వేసిన పంట పొలాలు బిళ్లుగా మారుతున్నాయి, సాగునీరు అందక ఎండి పోతున్నాయి మమ్మల్ని ఆదుకోమంటూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సిరివెళ్ల మండలంలోని పలు గ్రామాల రైతులు మాజీ మంత్రి భూమా అఖిల ప్రియను కలిసి విన్నవించుకున్నారు. మంగళవారం రైతులతో మాట్లాడి అధికారులతో చర్చిస్తానన్నారు. వారం రోజుల క్రితం కేసీ కెనాల్ లో సాగునీటి కోసం అధికారులు కలెక్టర్‌తో కలిసి చర్చించారు. కొంతకాలం నీరు వచ్చింది పంటలకు నీరు అంది ంచారు. నియోజకవర్గంలోని గ్రామాలైన గుంపరమానుదిన్నె, బత్తులూరు గ్రామాలకు చెందిన రైతులకు తమకు సాగు నీరు రావడం లేదని రైతులందరు కలిసి భూమా అఖిలప్రియని కలిసి సాగు నీరు వచ్చే విధంగా మాకు సహాయం చేయాలని విన్నవించుకోన్నారు. గత వారం భూమా అఖిల ప్రియ కేసీ కెనాల్ పరిధిలోని బత్తులూరు ఛానల్‌ను సందర్శించి ఉన్నతాధికారులతో మాట్లాడి దాదాపు వెయ్యి ఎకరాలకు సాగు నీరు వచ్చేలా చేశారు. సాగునీరు వచ్చేలా సహాయం చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరారు.

అయ్యా..! రోడ్ల దుస్థితి చూడండి కాస్తా..

నంద్యాల, నవంబర్ 21 (జనస్వరం) : అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామన్న ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ రోడ్ల దుస్థితిని చూచి మా పరిస్థితిని గమనించండి అంటూ కాలనీవాసులు వాపోతున్న సంఘటన ఇది. వివరాల మేరకు జిల్లా కేంద్రమైన పట్టణంలోని ఎన్జీ వోస్ కాలనీ అంతర్భాగంలోని అంజనా నగర్‌లో ఇళ్లలో నుంచి వచ్చే మురికి నీరు గత 25 రోజులగా రోడ్డుపై పారుతున్న సచివాలయ సిబ్బందికి చెప్పిన ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు వాపోతున్నారు. కాలనీవాసులు స్పందనలో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ వాటి దిక్కుమొక్కు లేని పరిస్థితి ఏర్పడింది. రోడ్ల మీదికి ఇంట్లో నీరు వస్తున్నప్పటికీ ఆ నీరు మురికి వాసన దుర్వాసన వస్తున్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ గాని ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడం విశేషం. కాలనీవాసులు అసిస్టెంట్ కమిషనర్ దృష్టికి తీసుకోపోగా సచివాలయ సిబ్బందికి పరిష్కరించమని ఆదేశించిన. ఆయన ఆదేశాలు కూడా పట్టించుకోని సచివాలయ సిబ్బంది. 25 రోజుల నుండి మురికి నీళ్లలో రాక పోకలు కొనసాగిస్తున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. సమస్య ఇంకా తీవ్రంగా ఉన్న మున్సిపల్ కమిషనర్ కూడా సందర్శించకపోవడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సింది కాలనీవాసులు తెలిపారు. మా కాలనీలో నీరు నిల్వ లేకుండా చేసి దుర్గంధం నుండి కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వివాహిత అనుమానస్పద మృతి

శాంతిపురం, నవంబర్ 21 (జనస్వరం) : మండల పరిధిలోని ఎస్ గొల్లపల్లి వద్ద ఉన్న జోగిండ్లు గ్రామంలో అనుమానాస్పద రీతిలో వివాహిత (19) మృతి చెందినట్లు రాళ్ల బూదుగూరు పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కుప్పం మండలం జరుగు పంచాయతీలోని చిన్నచల్లార్లపల్లి గ్రామానికి చెందిన శంకరప్ప కుమార్తె శోభ(19)ను శాంతిపురం మండలం ఎస్ గొల్లపల్లి గ్రామంలోని జోగిండ్లు గ్రామనివాసి బాలాజీ తో ఏడాది జూన్ 10న వివాహమైంది. కాగా సోమవారం రాత్రి శోభ అనుమానాస్పద రీతిలో మృతి చెందడంతో శోభ కుటుంబ సభ్యులు రాళ్ళబూదుగూరు పోలీసులకు చేశారు. దీంతో కుప్పం రూరల్ సిఐ ఈశ్వర్ రెడ్డి శాంతిపురం మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వి.సుమన్‌లు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది దృష్టి సారించాలి

జిల్లా వైద్య శాఖ గణాంకాధికారి జార్జ్

శాంతిపురం, నవంబర్ 21 (జనస్వరం) : కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్య సిబ్బంది ప్రభుత్వం చేపట్టిన అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో సూచించిన నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని చిత్తూరు జిల్లా వైద్య శాఖ గణాంక అధికారి జార్జ్ అన్నారు. మంగళవారం ఆయన శాంతిపురం మండల సచివాలయ కేంద్రంలో కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బందితో జిల్లా వైద్య విద్యాధికారి గుణ శేఖర్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది అన్ని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను వంద శాతం సాధించేందుకు కృషి చేయాలని, సీజనల్ వ్యాధులు వాటి లక్షణాలపై వైద్యారోగ్య సంగతి తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కుటుంబ వైద్యుల కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా విద్యాధికారి గుణశేఖర్, శాంతిపురం, రాళ్లబూదుగూరు, వీర్నమల, రామకుప్పం, విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పిలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలను సర్వనాశనం చేస్తున్న జగన్ ప్రభుత్వం

- ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఇలానే బొక్క బోర్లు పడతారు

- అక్రమ పాలనకు ప్రజలు స్వస్తిపలికే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయి

- వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ ధ్వజం

రేణిగుంట, నవంబర్ 21 (జనస్వరం) : టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ తిరు పతి పార్లమెంటు కార్యాలయంలో మీడియా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏ ఆధారాలు చూపలేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఈ దుర్మార్గపు వైసీపీ అవినీతిపరుడైన జగన్ వారి అనుచర బృందం హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లడం ఇది రాజకీయ కక్ష కాదా అని తెలిపారు. మీరు సుప్రీం కోర్టు కాదు కదా ప్రపంచ దేశాల్లో ఏ కోర్టుకి వెళ్ళినా కూడా చంద్రబాబును జైలుకు పంపడాన్ని మీ తరం కాదని యావత్ ప్రపంచంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలిపిన సంఘ టనలు తెలిసి కూడా, మళ్లీ మన వైసీపీకి మన అధికారానికి చంద్రబాబు అడ్డుపడతాడని దురుద్దే శంతోనే ఎన్నికల సమరం సమీపిస్తున్న తరుణంలో ఎలాగైనా టీడీపీని అధికారంలోకి రానీయకుండా అడ్డుకునే కుటిల ప్రయత్నాలను ప్రజలందరూ గమనిస్తున్నారు. జగన్ రెడ్డి నువ్వు ఎన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబుపై ఎన్ని మోసపూరితపు అక్రమ కేసులను ఆధారాలు చూపకుండా బొక్కాబో ర్లాపడ్డ వైనం ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. వైసీపీ అధికారానికి పతనం ప్రారంభమైందని తెలిపారు. టీడీపీని ఎవరు అడ్డుకొని అధికారం రాకుండా ఎన్ని కుతంత్రాలు చేసినా కూడా ఇప్పటికే ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొని 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న టీడీపీకి రాష్ట్ర ప్రజలే కాక ప్రపంచ దేశాల సైతం మద్దతు పలుకుతున్న ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు.

పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలి

- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి
- క్రిస్టియన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకట్రావుకు ఎమ్మెల్యే ఏలూరి అభినందన
- మచ్చలేని చంద్రుడు చంద్రబాబు
- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, నవంబర్ 21 (జనస్వరం) : తెలుగు దేశం పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పని చేయాలని, అ పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. క్రిస్టియన్ సెల్ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షునిగా నియమితులైన, మార్టూరుకు చెందిన తుమ్మల వెంకట్రావు, మార్టూరు మండల నాయకులతో కలిసి, ఎమ్మెల్యే ఏలూరిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసే వరకు, ప్రతి కార్యకర్త అహర్నిశలు శ్రమించాలన్నారు. ప్రతి నాయకుడు పదవులకు వన్నెతెచ్చేలా పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తుకు, పునర్నిర్మాణానికి పార్టీ ఆవశ్యకత ఉందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కర్తవ్యంగా పాటుపడాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యమన్నారు.

నిజాయితీకి నిలువెత్తు రూపం చంద్రబాబు

నిజాయితీకి నిలువెత్తు రూపం చంద్రబాబు అని, అక్రమ కేసులతో చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించలేరని, తెలు గుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం హర్షణీయమన్నారు. చంద్రబాబు ఇక ప్రజాక్షేత్రంలో ఉండబోతున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ప్రజా దరణ చూసి ఓర్వలేక, వైసిపి అక్రమ కుట్రలకు పాల్పడిందన్నారు. ఎన్నికల్లో నేరుగా ఎదుర్కోలేక, అక్రమ కేసులు బనాయించి, చంద్రబాబును జైళ్లలో ఉంచాలని అనుకున్నా రని, చివరకు కోర్టులో న్యాయం గెలిచిందన్నారు. అసత్యంపై యుద్ధం ఆరంభమైందన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యమే అన్నారు. చంద్రన్న నీతి, నిజాయతీ, వ్యక్తిత్వం తలెత్తుకుని నిలబడిందన్నారు. 50 రోజులైనా కుట్రకు పాల్పడిన వారు, ఒక్క ఆధారమూ కోర్టు ముందు ఉంచలేకపోయారన్నారు. కుట్రలు, కుతంత్రాలు, న్యాయం ముందు బద్ధలయ్యాయన్నారు. వైసీపీ నేతల్లో వణుకు మొదలైందన్నారు.

వెంకటగిరిలో బీఆర్ఎస్ ఇంటింటికి ప్రచారం

హైదరాబాద్, నవంబర్ 21 (జనస్వరం) : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోటాపోటీగా ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా చతుర్భుజ పోటీ నడుస్తున్న సమయంలో ఒక అడుగు ముందులో బీఆర్ఎస్. ఎన్నికల ప్రణాళికల్లో మిగతా పార్టీలను వెనక్కి నెడుతూ బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం మొదలుపెట్టి, ప్రజల్లో దూసుకెళ్తుంది. ఈ సందర్భంగా యూసుఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో వెంకటగిరిలో ప్రతి ఇంటి గడపకు వెళ్లి కేసీఆర్ అమలు చేసిన పథకాలను వివరిస్తూ, మాగంటి గోపీనాథ్‌ని గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్, మాజీ అధ్యక్షుడు బసవరాజ్, సీనియర్ నాయకుడు సురేంద్ర యాదవ్, గాంధీ మొదలైన వారు ప్రచారంలో పాల్గొన్నారు.

బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుంది

తెలంగాణలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రచారం

హైదరాబాద్, నవంబర్ 21 (జనస్వరం) : తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం కచ్చితంగా అధికారంలోకి వస్తుందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఎన్ని కల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్‌లో ఓ హోటల్లో బీజేపీ కార్యకర్తలు, నాయకుల సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో సమన్యాయం, ఇంకా ప్రాధాన్యత కల్పించారన్నారన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రం వేరైనప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉందని, ఇపుడు ప్రస్తుత ప్రభుత్వం తలసరి ఒక ఒకరిపైన లక్ష రూపాయల అప్పు చేసి పెట్టారన్నారు. అనంతరం నాగార్జున నగర్‌లో రోడ్ షోలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హైదరా బాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు, ప్రేమకుమార్ మొదలైన వారు లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.

జూబ్లీహిల్స్‌లో ప్రణాళిక లేని బీజేపీ ప్రచారం

- గెలుపుపై ధీమతో చివరగా నిరాశ మిగులుతుందని గ్రహించడం లేదు
- అభ్యర్థికి సూచనలు ఇచ్చే శ్రేణి వారికి మభ్యపెడుతున్నట్టు అనిపిస్తుంది
- అభ్యర్థి స్వయ నిర్ణయం తీసుకోవడంలో తడబాటు

హైదరాబాద్, నవంబర్ 21 (జనస్వరం) : పగటి కలలు కంటున్న నాయకులు విజయంపైన ధీమాతో, నష్టం వాటిలిత్తుందని గ్రహించడం లేదు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇక్కడ ప్రతి ఒక్క వ్యక్తి తమకు తాము ఎమ్మెల్యే అభ్యర్థిగా ఊహించుకొని, క్యాడర్లో అసంతృప్తిని నింపుతున్నారు. ముఖ్యంగా హై కమాండ్ నుంచి వీరికి అన్ని విధాలుగా సహకారమందిస్తూ, కేంద్ర నాయకులు వచ్చి వీరి తరపున ప్రచారం చేసిన, సరియైన ప్రణాళిక లేక ఒక్కరి నుంచి ఒక్కరికి ఎటువంటి సహకారం అందిపుచ్చుకోకుండా, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లో పాదయాత్రలు చేస్తుండడం అందులో కార్యకర్తలు 25 – 50 కన్నా మించడం లేదు. ఒకానొక సందర్భంలో కంటెస్టడ్ అభ్యర్థికే సరైన అవగాహన కల్పించలేకపోతున్నారు. వీరి ద్వారా చేస్తున్న కార్యక్రమాలు ప్రజల్లో ప్రభావం చూపించడం లేదు. ముఖ్యంగా అభ్యర్థి నిర్ణయాలు తీసుకోకుండా ఇతరులపై ఆధార పడ్డట్టు కనిపిస్తుంది. ప్రజలలో అసహనం, కళాకారుల ప్రచారం కూడా అగమ్యగోచరంగా ఉంది. ద్వితీయ స్థాయి నాయకులు కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా మమ అనిపిస్తున్నారు. ఇక్కడ బిజెపి గెలవడానికి చాలా అవకాశాలు ఉన్నాయి, ప్రభుత్వం పైన వ్యతిరేకత, మోడీపై నమ్మకం, బీజేపీ అంటే హైందవ పార్టీ అని గొప్పగా చెప్పుకునే ఓటర్లు లను ప్రసన్నం చేసుకోవడంలో అభ్యర్థులు వెనుకడుగు వేస్తున్నారు. కేవలం ఒక పది రోజులలో ఎన్నికలు ఉండగా, హుషారు తగ్గి కంగారు పెరిగింది, ఇందులో సందేహం లేదు. కానీ నాయకులకి సరైన నిర్దేశం ఇవ్వడానికి వెళ్తే ద్వితీయ శ్రేణి నాయకులు వారి అభ్యర్థిని కలవనీయకుండా చేస్తున్నారని, దీనివల్ల వారు తీవ్ర అసహనానికి గురవుతున్నారని వినికిడి. దీంతో ప్రజలు ఎవరికి ఓటు వేయాలో అర్థం గాక నిరాశకు లోను అవుతున్నారు. కనుక సమయం ఇంకా మించి పోలేదు, కొద్దిగా కష్టపడి సరైన ప్రణాళికలు చేసి ప్రజల సూచనలు స్వీకరించి, తమ ప్రచారం చేస్తే బీజేపీ జూబ్లీహిల్స్‌లో గెలవడం సునాయాసం అవుతుంది. కానీ ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నాయకులతో ఇక్కడ ఇబ్బంది. అభ్యర్థిని గెలిపించడం మానేసి ఎవరికి వారు నాయకులుగా ఊహించుకుంటే పోటీ చేసిన అభ్యర్థి సున్నాగా మిగిలిపోతారు, తస్మాత్ జాగ్రత్త.

కులగణన సర్వేకు ఏర్పాట్లు పూర్తి

పెదకాకాని, నవంబర్ 21 (జనస్వరం) : కులగణనకు ఏర్పాట్లు పూర్తి అయినట్టు పెదకాకాని తాసిల్దార్ రత్నం తెలియజేశారు. కులగణన సర్వేలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలస్థాయి సమావేశం జరగింది. దీనిలో ముఖ్యంగా ఈ నెల 27 తారీఖు నుండి వారం రోజుల పాటు ప్రతి ఇంటికి సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పర్యటించి ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యాపరమయిన స్థాయిలు గుర్తించి తద్వారా అభివృధికి సంబంధించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడానికి అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం..

- రమణారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే బలరామ్

చీరాల, నవంబర్ 21 (జనస్వరం) : అధైర్యపడ వద్దు.. అండగా ఉంటామని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, రమణారెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులకు, భరోసా కల్పించారు. ఇటీవల చీరాల బైపాస్‌లో రోడ్డు ప్రమాదానికి గురై, తీవ్రంగా గాయాలపాలై, ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న, వ్యవసాయ సలహా మండలి (ఆర్.బి.కె) చైర్మన్ కావూరి రమణారెడ్డిని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కలిసి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకొని, అధైర్యపడవద్దు.. అండగా ఉంటామని, భరోసా కల్పించారు. ధైర్యంగా ఉండమని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. రమణారెడ్డి ఆరోగ్య పరిస్థితి ని, వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే బలరామ్ కోరారు.

ఎరక్కపోయి వెళ్లి ఇరుక్కుపోయి ప్రాణాలు వదిలిన మూగ జీవి

పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

చింతపల్లి నవంబర్ 21 (జనస్వరం) : ఆహార అన్వేషణ కోసం ఎరక్కపోయి వెళ్లి ఇరుక్కుపోయి ప్రాణాలు వదిలి, అనంత లోకాలకు చేరిన మూగ జీవి గాథ చింతపల్లి మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు మండలం కేంద్రంలోని కొత్త ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని రాజస్థాన్ టి దుకాణం ఎదురుగా ఉన్న చెప్పుల దుకాణం, హార్డ్వేర్ షాపుకు మధ్యలో ఉన్న చిన్న సందులో సోమవారం అర్ధరాత్రి ఆహారం కోసం ఒక ఆవు అందులో దూరింది. అ సందు బాగా చిన్నది కావడంతో ముందుకు వెళ్లిన ఆవు వెనక్కు తిరిగే అవకాశం లేక గోడ దూకే ప్రయత్నంలో అదే సందులో వెల్లకిల్లా పడిపోయి ప్రాణాలు వదిలింది. మంగళవారం ఉదయం తమ షాపులు తెరుచుకునే నిమిత్తం వచ్చిన షాపుల యజమానులు ఈ విషయాన్ని గ్రహించారు. ఈ విషయమై పలువురిని సంప్రదించిన షాపుల యజమానులు ఆ ఆవు ఎవరిదో తెలియక పోవడంతో వెంటనే పంచాయతీ అధికారులకు విషయాన్ని చేరవేశారు. పంచాయతీ అధికారులకు విషయం చేరవేసి రాత్రి 7 గంటలు గడుస్తున్నప్పటికి పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో స్థానికులు విస్మయానికి లోనయ్యారు. ప్రస్తుతం ఆవు కలేబరంలో దుర్గంధం మొదలయ్యిందని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబానికి తోడ్పాటు చేయూత వారియర్స్ ట్రస్ట్

చైర్మన్ రమణ

చింతపల్లి నవంబర్ 21 : మండలంలోని అన్నవరం పంచాయతీ కేంద్రంలో సోమవారం ఉదయం జరిగిన అగ్నిప్రమా దంలో గెమ్మెలి రాజేష్, కావ్య దంపతుల 7 ఏళ్ల గారాలపట్టి గెమ్మెలి నిత్య సజీవ దహనం కాగా ఈ ప్రమాదంలో ఆ కుటుంబం మొత్తం సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులయిన విషయం పాఠకులకు తెలిసిందే. విధి ఆడిన వింత నాటకంలో సోమవారం జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో రాజేష్, కావ్య దంపతుల కుమార్తె తమ కళ్ల ముందే కాలిపోతున్న ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో మిగిలిపోయి తల్లిదండ్రుల దీన స్థితి గురించి అందరికి తెలిసిందే. ఈ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులయులుగా మిగిలిన ఆ కుటుంబానికి చేయూత వారియర్స్ ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ ఆధ్వర్యంలో మంగళవారం అన్నవరం గ్రామాన్ని సందర్శించి అగ్నికి ఆహుతి ఆయన కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులతో పాటు 3 వేల నగదు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం తాము తీవ్ర మనోవేదనకు గురయ్యామని, ఈ విధంగా ఏ కుటుంబానికి జరగకుండా ఉండాలని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు. ఇటువంటి సంఘటనలు, గ్రామాల అభివృద్ధికి చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందించేందుకు తమ చేయూత వారియర్స్ ట్రస్టు సభ్యులు సేవలను వెనకాడారని గుర్తు చేశారు. ఆపత్కాలంలో ఉన్న ఆపన్నులకు మేము ఉన్నామంటూ చేయూత వారియర్స్ ట్రస్టు ముందుకు వచ్చి సేవలు అందించడం ఆపన్నులకు సేవలు అందించడం అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత వారియర్స్ ట్రస్టు సభ్యులు ఇమ్మంది మోదగిరి, కిముడు బిలాస్కర్, సాగిన జగన్, షేక్ ఉమర్, మాదబత్తుల అరుణ్, కటారీ సత్యనారాయణ, దేవూరి సోమ లింగం (పండు), మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కరువు తాండవం చేస్తున్న కనికరించని ప్రభుత్వం

- రైతాంగ సమస్యలపై పోరు సాగించాలి
- అన్నదాతలకు చేయూత ను అందించి ఆదుకోవాలి
- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, నవంబర్ 21 (జనస్వరం) : రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుందని, రైతుల పట్ల ప్రభుత్వానికి కనికరం లేదని, టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు విమర్శించారు. బాపట్ల పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షునిగా, సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన నెప్పలి సుబ్బారావును నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, తెలుగు రైతు సంఘం అన్నదాతలను చైతన్యం చేసి, రైతాంగ సమస్యలపై పోరాటం సాగించాలన్నారు. అనావృష్టి పరి స్థితుల్లో, అన్నదాతలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. పుష్కలంగా నీటివనరులు ఉన్నా, వాటిని విని యోగించుకోవడంలో, రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. చేతికొచ్చిన పంటలు నిలువునా ఎండిపోతుంటే, అన్నదాతల ఆక్రందనలు మిన్నంటుతున్నాయన్నారు. సరైన ప్రణాళిక, అవగాహన లేక, నీళ్లన్నీ సముద్రం పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగున్నఏళ్ళ వైసీపీ ప్రభుత్వ పాలనలో, సాగు నీటి షెడ్యూలు విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. రైతులకు ఆరు తడి పంటలపై, చైతన్యం కల్పించాల్సిన ప్రభుత్వం, తమకేమీ పట్టినట్లు వ్యవహరించిందని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. మాగాణిభూములు నిలువునా ఎండిపోతున్నా, ప్రభుత్వయంత్రాంగం గాని, ప్రభుత్వం గాని, ప్రభుత్వ పెద్దలు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. రైతాంగాన్ని ఇబ్బందులు గురిచేసిన, ఈ ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. దేశానికి అన్నంపెట్టే అన్నదాతల పట్ల ఈ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. తక్షణమే అన్నదాతలను ఆదుకునేందుకు వర్షాభావ పరిస్థితులు తక్కువ ఉన్న అన్ని జిల్లాలను, కరువుజిల్లాలుగా ప్రకటించి, తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. అన్నదాతలు సంతోషంగా ఉంటేనే, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.

తెలుగురైతు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షునిగా సుబ్బారావు

తెలుగు రైతు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షునిగా, సంతనూతలపాడు నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నెప్పలి సుబ్బారావును నియమించినట్లు, టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు ఆయన నియామక ఉత్తర్వులను, సుబ్బారావుకు అందజేసి, అభినందనలు తెలిపారు. సంతనూతలపాడు మండలం, గుమ్మళంపాడు గ్రామానికి చెందిన సుబ్బారావు, పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్నారన్నారు. గతంలో పిఎసిఎస్ ప్రెసిడెంటుగా, పంచాయితీ సర్పంచ్‌గా, ఏ.పి.టి.జి.ఎస్.డైరెక్టరుగా పలు పద వులు నిర్వహించి, ఆ పదవులకే గౌరవం తెచ్చారన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యునిగా, ఉపా ధ్యక్షునిగా పార్టీకి సేవలు అందించారన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న సుబ్బారావుని, తెలుగురైతు అధ్యక్షునిగా నియమించామన్నారు. రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని, సుబ్బారావుకు ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. పార్టీ అభ్యున్నతికి, పదవులకు వన్నె తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావుకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు.

కమీషనర్ గారూ.. రాఘవయ్య పార్కుని ఎప్పుడు ప్రారంభిస్తారు?

గుంటూరు, నవంబర్ 21 (జనస్వరం) : సుమారు నలభై వేల మంది నివాసం ఉండే శ్రీనివాసరావుతోట పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చేందుకు నిర్మించిన రాఘవయ్య పార్కును ఎప్పుడు ప్రారంభిస్తారంటూ నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరిని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళహరి కోరారు. తొంభై శాతం పూర్తయిన పార్కును ప్రారంభించక పోవటంతో మంగళవారం శ్రీనివాసరావుతోటలోని రాఘవయ్య పార్కు ఎదుట జనసేన, టీడీపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాఘవయ్యపార్కుని వెంటనే ప్రారంభించాలని , కమీషనర్ తక్షణమే స్పందించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ వైసీపీ నేతలపై తమకు నమ్మకం లేదని, ప్రజలు సైతం వారిని విశ్వసించడం లేదని అందుకే కమీషనర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. పార్కులో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు తుప్పుపట్టి ప్రజాధనం వృధా అవుతున్నా అధికారుల్లో కానీ పాలకుల్లో కానీ ఎలాంటి చలనం లేకపోవడం హేయమన్నారు. పార్కులో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ అరీఫ్ హఫీజ్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు సైతం వెలగని స్థితిలో పార్కు ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అసలు శ్రీనివాసరావుతోట పరిసర ప్రాంత ప్రజలపై అటు పాలకులకు, ఇటు అధికారులకు ఎందుకు చిన్నచూపో అర్థం కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నగర కమీషనర్ కీర్తి చేకూరి యుద్ధప్రాతిపదికన రాఘవయ్య పార్కుని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి వీలున్నంత త్వరగా పార్కుని ప్రారంభించాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నగర కార్యదర్శి బండారు రవీంద్ర, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, రెల్లి యువ నేత సోమి ఉదయ్, కోలా అంజి, సుబ్బారావు, శ్రీను, కాసులు, యూసుఫ్, రేవంత్, తిరుపతిరావు, చిరంజీవి, హరి, నాజర్, టీడీపీ డివిజన్ అధ్యక్షుడు షేక్ నాగూర్, నైజాం బాబు, మస్తాన్ వలి, దారా ప్రసాద్, బియ్యం శ్రీను, సాంబ శివరావు, మల్లి, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

రాజస్వి దేవికి డాక్టరేట్

రేణిగుంట, నవంబర్ 21 (జనస్వరం) : రేణిగుంట మండలం గాజులమండ్యం గ్రామానికి చెందిన బెనర్జీ సతీమణి రాజస్వి దేవి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అప్లైడ్ మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ విభాగ పరిశోధక విద్యార్థి యం.రాజస్వి దేవికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రొఫెసర్ పి.సువర్ణలత దేవి ఎస్వి యూనివర్సిటీ ప్రొఫెసర్ సి.హెచ్.అప్పారావు సంయుక్త ఆధ్వర్యంలో ఏవాల్యేషన్ ఆఫ్ యాంటీ హైపర్ గ్లైసిమిక్ యాక్టివిటీ ఆఫ్ కమ్మెలినా బెంగాలెన్సిస్ అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు రిజిస్ట్రార్ గౌరవ డాక్టరేట్ ను రాజస్వీ దేవికి ప్రధానం చేశారు. గౌరవ డాక్టరేట్ అందు కున్న రాజస్వి దేవికి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ ప్రొఫెసర్.ఎ. శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్. బి.జీవన జ్యోతి, గాజుల మండ్యం ప్రజలు అభినందనలు తెలియజేశారు.

డాక్టర్ జనార్దన్‌కు ఘన సన్మానం

రేణిగుంట, నవంబర్ 21 (జనస్వరం) : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్య క్షుడిగా ఎన్నికైన రేణిగుంట పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జనార్ధన్‌ను ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి భారీ రోడ్ షో

హైదరాబాద్, నవంబర్ 21 (జనస్వరం) : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పట్టు సాధించడానికి అన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్న సందర్భంలో, కాంగ్రెస్ అన్యోన్య విజయం సాధించడానికి అని ప్రణాళికను రచిస్తుంది. ఇందులో భాగంగా వివిధ నాయకులను నియోజకవర్గంలోని డివిజన్ల ప్రకారంగా తమకు అనుకూలంగా మార్చుకోవడానికి కాంగ్రెస్‌లో చేరికలు ఓ పక్క చేస్తూనే, మరోపక్క మీటింగ్లు, ఇంటింటి ప్రచారము, రోడ్ షోలతో దద్దరిల్లిస్తుంది. మంగళవారం జూబ్లీహిల్స్‌లో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సాయంత్రం భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బోరబండ డివిజన్లోని బస్ స్టాప్, పంఖా నుంచి శ్రీరామ్నగర్, రహ్మత్ నగర్, యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ నుంచి వెంకటగిరి వరకు రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో సహా బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలంగా ఇంద్రమ్మ రాజ్యం తీసుకొస్తామని, అలాగే దోపిడి రాజ్యాన్ని తమ్మి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రోడ్ షోలో భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ అజరుద్దీన్ తో పాటు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జి నవీన్ యాదవ్, సి ఎన్ రెడ్డి, భవాని శంకర్, ట్-హెూస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి ఇంకా హేమహేమీలు పాల్గొన్నారు.

మైనర్లుపై మతి లేని దారుణాలు అడ్డుకోవాలి



అనంతపురం, నవంబర్ 21 (జనస్వరం) : పేదరికమే వారి పాలిట శాపంగా మారుతోందని బతుకు మీద ఆశతో పెద్దల ఇళ్ళల్లో పనికి కుదిరితే నరకం చూపిస్తున్నారని.. శనివారం నగరంలోని రెవెన్యూ కాలనీకి చెందిన మైనర్ బాలిక నరకయాతనకు గురై ప్రభుత్వ సర్వజన అస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బాలికను జనసేన-తెలుగుదేశం, ఇతర పార్టీ నాయకులు పరామర్శించారు. జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ సమాచారం అందజేశారు. వారి సూచనల మేరకు నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు మీడియా వారితో మాట్లాడుతూ.. గోరంట్లకు చెందిన ముస్లిం బాలిక పేదరికం కారణంగా న్యాయస్థానంలో భార్య, భర్త ఇరువురు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లైన వారు ఇంటిలో పని మనిషిగా పెట్టుకున్నారు. అమ్మాయిని అతి దారుణంగా వేదించడమే కాక శరీరం పుండులాగా గాయపర్చన్నారు. ప్రభుత్వ అస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలిక భయంతో అరుపులు అక్కడ అందరినీ భాదించాయన్నారు. మైనర్లను పనిలో పెట్టుకొరాదని తెలిసిన కూడా వివిధ శాఖల్లోని అధికారులు, ధనవంతులు బాల, బాలికలతో వెట్టి చాకిరి చేయించుకోవడం పరిపాటిగా మారిందన్నారు. మానవత్వం మరచి దారుణాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలికపై జరిగిన అఘాయిత్యం అసలు కారుకులను లోతుగా విచారించి చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీకాళహస్తిలో జనసేన ఇంటింటికీ ప్రచారం

శ్రీకాళహస్తి, నవంబర్ 21 (జనస్వరం) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ - టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ఉమ్మడి మినీ మానిఫెస్టోను శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా శ్రీకాళహస్తి మండలం, నారాయణపురం పంచాయతీ, విశాలాక్షి కాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను వివరించడం జరిగింది. ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన - టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని కోరడం జరిగింది. గ్రామంలో స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ కాలువలు, సి.సి. రోడ్లు సరిగా లేవని ప్రజలు వినుతకి తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు పేట చిరంజీవి, శారద, కవిత, బత్తెమ్మ పుష్ప, రాజేష్, సురేష్, గురవయ్య, హేమంత్ , దినేష్, జనసైనికులు తులసీరామ్, దివాకర్, కొండ మిట్ట గోపి తదితరులు పాల్గొన్నారు.

టి.ఆర్ పురం గ్రామ ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

గంగాధర నెల్లూరు, నవంబర్ 21 (జనస్వరం) : వెదురు కుప్పం మండలం, డీకేఎం పురం గ్రామ పంచాయతీ, టిఆర్ పురం గ్రామవాసులకు కేటాయించిన జగనన్న కాలనీలో మిగులు భూమిని రాత్రికి రాత్రి జెసిబి పెట్టి ఆక్రమించుకోవడానికి గల కారణం ఏమిటని నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డిమాండ్ చేశారు. జనసేన తెలుగుదేశం ఆధ్వర్యంలో జగనన్న కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టి ఆర్ పురం గ్రామ ఐక్యత కోసం నాలుగు సంవత్సరాలుగా ఇంటి పట్టాల కోసం కాళ్లు అరిగేటట్లు అధికారుల చుట్టూ తిరుగుతున్న పేదలకు సమన్యాయం జరగాలి, వారికీ ఇంటి పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే చర్యలు చేపట్టాలని, టి ఆర్ పురం జగనన్న కాలనీని సందర్శించి నిజా నిజాలు నిగ్గుతేల్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వీరికి న్యాయం చేయకపోతే జెఎస్పి టిడిపి సంయుక్తంగా న్యాయం జరిగేంతవరకు వీరోచిత పోరాటం చేస్తామని తెలియజేశారు. ఉపముఖ్యమంత్రి ఇలాక అవినీతిమయంగా మారిందని, నారాయణ స్వామి సమర్థుడు కాదని, పర్యవేక్షణ తెలియని పనికిరాని మంత్రని ఎద్దేవా చేశారు. ఒక రెగ్యులర్ తాసిల్దార్ ను నియమించుకోలేని అసమర్థుడని, టికెట్ వేటలో పడి నియోజకవర్గాన్ని గాలికొదిలేసారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, జనసేన పార్టీ వెదురుకుప్ప మండల అధ్యక్షులు పురుషోత్తం, టిడిపి మండల మాజీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి క్లస్టర్ ఇంచార్జి చంగల్రాయిరెడ్డి, టీ.కే.యం.పురం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాజీ సర్పంచులు రాజారెడ్డి, బాబు రెడ్డి, జగన్నాథం నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షులు గంగయ్య, నియోజకవర్గ మహిళ ఉపాధ్యక్షురాలు చిట్టెమ్మ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరప్రసాద్, నాయకులు మాధవనాయుడు వెంకటాద్రినాయుడు, నాగిరెడ్డి, చిన్నమిరెడ్డి, వెంకటరెడ్డి నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థి

పాయకరావుపేట, నవంబరు 21 (జనస్వరం) : శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థి కర్రి తనూజ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనదని విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి.కె. నరసింహారావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు గవర్నమెంట్ బి క్యాంపు హైస్కూల్ కర్నూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ - 19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలనందు విశాఖపట్నం జిల్లా తరపున ఆడిన శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థిని కర్రి తనూజ అత్యు త్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున డిసెంబర్ మొదటివారంలో హర్యానా రాష్ట్రం - సిరసాలో జరగనున్న పోటీలలో పాల్గొననున్నదని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి జట్టు కి ఎంపికైన తనూజ మాట్లాడుతూ వరసగా రెండవ సంవత్సరం కూడా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని, తమ కళాశాల నందు హ్యాండ్ బాల్ కోచ్ సురేష్ ఇస్తున్న కోచింగ్, తాను చేస్తున్న సాధన ద్వారా తనకు ఈ అవ కాశం లభించిందని తెలిపింది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి తనూజను ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

ప్రజల మంచి కోసం ఏం చేయడానికైనా సిద్ధమే

కందుల నాగరాజు

విశాఖపట్నం, నవంబర్ 21 (జనస్వరం) : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో చేపడుతున్న పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమం మంగళవారం నాటితో 110వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా 32 వ వార్డు ఎల్లపు వారి వీధి ప్రాంతానికి చెందిన పెళ్లి కుమార్తె ఇందుకు బంగారు తాళిబొట్టు పట్టు, చీర, పసుపు కుంకుమ అందజేశారు. అనంతరం డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజాసేవకే తన జీవితం అంకితం అని చెప్పారు. తను ఒకసారి ఏదైనా నిర్ణయం తీసుకుంటే దానిని కచ్చితంగా అమలు చేసేంత వరకు నిద్రపోనని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చేపడుతున్న పర్యటనలో ప్రజల నుంచి ఎన్నో వినతులు, విజ్ఞప్తులు వస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం నుంచి పూర్తిగా ఎవరికి కూడా సహాయం అందడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారని చెప్పారు. అధికార పార్టీ నాయకులకు సంపాదన మీద ఉన్న ధ్యాస ప్రజల సమస్యల పరిష్కారం చేయడంలో లేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రతి ప్రాంతంలోనూ ప్రజల తరపున జన సైనికులు పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల కష్ట సుఖాలలో తాను ఎప్పుడూ తోడు ఉంటానని వారి కోసం ఏవైనా చేయడానికి తాను సిద్ధమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు టమాటా అప్పారావు, వర, కోదండ, శ్రీలేఖ, పరమేశ్వరి, మంగ, రత్నం, లక్ష్మి, ఉమా, దుర్గ, కుమారి, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బిళ్ళగుంట గ్రామంలో జనసేన పల్లెపోరు

తాడేపల్లిగూడెం, నవంబర్ 21 (జనస్వరం) : తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం బిళ్ళగుంట గ్రామంలో ఘనంగా పల్లెపోరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ తనయులు రాజేష్ మాట్లాడుతూ 2019 మన శ్రీనివాస్‌ని గెలిపించు లేకపోవడం మన దురదృష్టం అని అన్నారు. కరోనా వచ్చిన సమయంలో ప్రతి ఇంటికి నిత్యవసర సరుకులు, కూరగాయలు పంచి పెట్టడం అంతేకాకుండా బిళ్ళగుంట గ్రామంలో 10 లక్షలతో స్కూల్ నిర్మాణం ఏర్పాటు చేయడం అలాగే రమేష్ అనే యువకుడికి 50వేల రూపాయలతో కాలు ఆపరేషన్ చేయడం, మొన్న వచ్చిన వర్షాల్లో ఇల్లు కోల్పోయిన వారికి తక్షణ సాయం కింద 50,000 ఇచ్చి ఆ ఇల్లును పునర్మిం చడం ఇలా చాలా సేవా కార్యక్రమాలు చేశారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్‌ని, బొలిశెట్టి శ్రీనివాస్‌ని ఓటు వేసి గెలిపించవలసిందిగా బిళ్ళగుంట గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబి, ఉబయ గోదావరి జిల్లా అధ్యక్షురాలు కసిరెడ్డి మధులత, దర్శపర్రు సర్పంచ్ కోల శేషవేణి మార్కండేయులు మండల అధ్యక్షురాలు పెనుబోతుల సామలమ్మ స్థానిక నాయకులు గొన్నూరి శ్రీనివాస్, మోర్చ రాజేష్,కలింగి చిన్న, కళింగి వెంకన్న, మోర్చ శేకర్ గన్నూరి రమేష్ తదితరులు తాడేపల్లిగూడెం నుంచి జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

జనసేన - టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం

మదనపల్లి, నవంబర్ 21 (జనస్వరం) : 25వ రోజు జనసేన తెలుగుదేశం ప్రచారంలో భాగంగా సరస్వతి నగర్ కాలనీలో ప్రచార కార్యక్రమం ఉధృతంగా నిర్వహిస్తున్నారు. జనసేన నాయకులు శ్రీ రామ రామాంజనేయులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి దారం అనిత, తులసి శ్రీనివాసులు, కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి మోహన్, పంచాయతీ క్లస్టర్ ఇంచార్జ్ పసుపు లేటి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయ కులు బీసీ సంఘం అధ్యక్షులు వెంకటేష్, నాగరాజు, కేశవ రాజు, సుబ్రహ్మణ్యం, రమేష్, నాగ, తెలు గుదేశం పార్టీ తరపున చెన్నకేశవ, వెంకటేష్, సుబ్బు, ఈశ్వర, సూరి, పెద్ద ఎత్తున వీర మహిళలు జనసైనికులు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

సత్యవరంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

పాయకరావుపేట, నవంబర్ 21 (జనస్వరం) : మండలంలోని సత్యవరంలో మంగళవారం "ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు సిఎం కావాలంటే" కార్యక్రమం జరిగింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ సఖిలేటి రాము, ఎంపిటిసి యగదాసు శ్రీదేవి శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిలుగా హాజరైన గౌరవ ఎమ్మెల్యే గొల్ల బాబురావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, ఉత్తరాంధ్ర రైతు విభాగం జోనల్ ఇన్చార్జ్, పార్టీ మండల అధ్యక్షులు చిక్కాల రామరావు లబ్దిదారుల సంక్షేమ శిలాఫలకం, పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకార సీనియర్ నాయకులును ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, చిక్కాల రామరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయి బాబా, జెడ్పిటిసి లంక సూర్యనారాయణ, ఎంపిపి ఇసారపు తాతారావు, నక్కపల్లి మండల అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు, పిఎసిఎస్ ఛైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, పాయకరావుపేట పంచాయతీ ఉప సర్పంచ్ జగతా శ్రీను, వివిధ గ్రామ సర్పంచులు, అనుబంధ విభాగాల సభ్యులు, కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వైఎస్సార్ సీపీ సభ్యులు పాల్గొన్నారు.

వైజాగ్ ఫిషింగ్ హార్బర్ ప్రమాద ఘటనా స్థలాన్నిపరిశీలించిన గిరడ అప్పలస్వామి

విశాఖపట్నం, నవంబర్ 21 (జనస్వరం) : వైజాగ్ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ప్రమాద ఘటనా స్థలాన్ని బొబ్బిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి గిరడ అప్పల స్వామి పరిశీలించారు. ఈ అగ్ని ప్రమాదంలో 36 బోట్లు పూర్తిగా దగ్ధం కాగా మరో 9 బోట్లు పాక్షికంగా కాలిపోయాయని, ఈ కాలిపోయిన 45 బొట్లుపై 360 మంది మత్స్య కారులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారని స్థానికులు వివరించారు. ఈ మత్స్య కారులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వం నుంచి తగిన నష్ట పరిహారం అందేవరకు పోరాడుతమని తెలియచేసారు.

వైసీపీవి మాయ మాటలు

గజపతినగరం, నవంబర్ 21 (జనస్వరం) : నియోజకవర్గ సమన్వయకర్త మర్రాపు సురేష్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య పత్రికా సమావేశంలో గజపతినగరం నియోజకవర్గంలో 780 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేశామని, నియోజవర్గం మొత్తం రోడ్లు వేసామని, ప్రతి ఇంటికి నీరు అందిస్తున్నామని అన్నారు. నాడు నేడులో భాగంగా అన్ని పాఠశాలలు ఆధునీకరణ చేశామని గొప్పగా చెబుతున్నారు. జనసేన పార్టీ రోడ్లు పరిస్థితి పై రెండుసార్లు నిరసన కార్యక్రమం నియోజకవర్గంలో భారీ స్థాయిలో చేసాం. పల్లె పల్లెకు జనసేన అనే కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలను కలిసి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ ప్రభుత్వం పై ప్రజలు ఎంత వ్యతిరేకతతో ఉన్నారో మీకు వచ్చే ఎలక్షన్లో తెలుస్తుంది. మీడియా సమావేశం ద్వారా త్వరలో మీరు చేసే అభివృద్ధి ఏంటో తెలియజేస్తాం. ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ అతి దారుణంగా ఉంది. 30 పడకల హాస్పిటల్ ని 100 పడకల హాస్పత్రిని మాయ మాటలు చెప్పి, ఒక బెడ్ మీద ఇద్దరు పేషెంట్లని వైద్యం అందిస్తున్నారు. మీకు వీడియోలో ఫోటోలు రూపంలో మీకు అందిస్తాం, సరైన సదుపాయాలు హాస్పిటల్ లేక పేషెంట్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో గజపతినగరం నియోజకవర్గ ప్రజల్నిని పట్టించుకోకుండా, ఇప్పుడు పత్రికా సమావేశం పెట్టి ఏదో అభివృద్ధి చేసామని మాయ మాటలు చెబితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. మీరు చేసే భూఅక్రమాలు, ఇల్లీగల్ మైనింగ్, భూదందాలు, పంట పొలాలని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి, వేళ్ళ కోట్లు ప్రజాధనాన్ని దోచుకుని, త్వరలో ప్రజలు మీకు బుద్ధి చెబుతారు. రానున్నది జనసేన తెలుగుదేశం ప్రజా ప్రభుత్వం అని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రాపు సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి బాబు పాలురు పాల్గొన్నారు.

విజయబాబును కలిసిన నల్లాని రాజేశ్వరి



అనంతపురం, నవంబర్ 21 (జనస్వరం) : ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషాసంఘం అధ్యక్షులు పి. విజయబాబును ప్రముఖ రచయిత్రి, కేంద్ర ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను స్థానిక రోడ్లు, భవనాల అతిథిగృహంలో కలిసి ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షుడు, సాహిత్యభారతి అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు పాల్గొన్నారు.

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.